



గురువారం 7-5-2026 పేజీలు : 6

మెదక్ మే 6 : గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుల నియామకం ఉంటుందా లేదా అని ప్రశ్నార్థకంగా మారింది. పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరి ఐదు నెలలు కావస్తున్నా వీరి నియామకం ఊసే లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధానాన్ని మనమెందుకు అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టు చర్చ జరుగుతోంది. గత బీఆర్ఎస్ పాలనలో కొత్త పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామపాలన మరింత మెరుగుపచ్చడానికి కోఆప్షన్ సభ్యులను నియమించింది. పంచాయతీ పాలకవర్గాలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం, గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి ముగ్గురు చొప్పున కోఆప్షన్ సభ్యులకు పంచాయతీ వార్డు మెంబర్ హోదా కల్పించింది. మండల పరిషత్‌లకు కోఆప్షన్ సభ్యులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంవారి పార్టీ కార్యకర్తలను నియమిస్తుంది. అలాగే గ్రామ పంచాయతీలకు సైతం రాష్ట్ర ప్రభుత్వమే కోఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉన్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. గ్రామ పంచాయతీ కోఆప్షన్ పదవులపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆశలు పెట్టుకున్నారు.




- పంచాయతీ కోఆప్షన్ సభ్యుల నియామకం ఎప్పుడో? - సర్పంచులు కొలువుదీరి ఐదు నెలలు కావస్తున్నా ఊసే లేదు - స్పందించని ప్రభుత్వం - నిరాశలో కాగ్రెస్ నాయకులు

# బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం..

**రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి) : కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతోబుధవారంసమీక్ష సమావేశం నిర్వహించారు.మెదక్ ,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలో బాలకార్మిక వ్యవస్త, బాల్య వివాహాలు,డ్రగ్స్ నియంత్రణ,కిషోర బాలికల ఆరోగ్య అవగాహన ,విద్య అవగాహన, పారశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పారశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి


మిగతా 3లో...

# చెట్టును ఢీకొని మృత్యుఒడిలోకి...

**బంధువుల పెళ్లికి వెళ్లి వస్తుండగా విషాదం**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి): బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తున్న ఆ వ్యక్తిని ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. స్కూటీ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో మెద్చల్‌కు చెందిన నేవెల్ల శ్రీనివాస్ రెడ్డి (53) మృతి చెందారు. ఎస్ఐ రంజిత్ రెడ్డి వివరాల ప్రకారం.. శ్రీనివాస్ రెడ్డి బుధవారం సంగాయపల్లిలో జరిగిన బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి స్కూటీపై వస్తుండగా, ఆవంచ గేటు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కుమారుడు వికాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న ఢిల్లీ గ్లోబల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి




**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 04:** శివ్వంపేట మండల కేంద్రం చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా దిగజారిన ప్రైవేట్ విద్యావ్యవస్థ గురించి ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ,,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల గ్రామంలో అనుమతులు లేకుండా ప్రారంభమైన ప్రైవేటు విద్యాసంస్థ "ఢిల్లీ గ్లోబల్ స్కూల్"పై వివాదం నెలకొంది. గత 60 రోజులలో ఈ పాఠశాలను యాజమాన్యం ప్రారంభించి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించినట్లు సమాచారం.అయితే, ఈ పాఠశాలకు విద్యాశాఖ, మున్సిపల్, ఫైర్ విభాగాల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ యాజమాన్యం అడ్మిషన్లు కొనసాగిస్తూ, స్థానిక ప్రజల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై స్పందించిన మేడ్చల్ జిల్లా డీఈవో విజయ్ కుమారి, పాఠశాలకు ఎలాంటి అధికారిక అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంఈఓ కుత్బుల్లాపూర్ ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ, యాజమాన్యం వాటిని పట్టించుకోకుండా అడ్మిషన్లు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో పాఠశాల అక్రమంగా నడుస్తోందని ప్రజలకు సమాచారమిచ్చారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవద్దని తల్లిదండ్రులకు విద్యాశాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. జీడిమెట్ల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతులు లేని విద్యాసంస్థల్లో పిల్లలను చేర్పించకూడదని హెచ్చరించారు.ఇలాంటి అక్రమ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే ఢిల్లీ గ్లోబల్ స్కూల్‌ను సీజ్ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఐకేపీ, పిఏసీఎస్ కేంద్రాలపై ప్రత్యేక పర్యవేక్షణ

**-వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ చారి**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 06:** వెల్దుర్తి మండలంలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల తహశీల్దార్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. బుధవారం ఆరెగూడెం, చర్లపల్లి, వెల్దుర్తి గ్రామాల్లో ఐకేపీ, పిఏసీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించి, అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన త్రాగునీరు, టెంట్లు, తేమ శాతం కొలిచే పరికరాలు, వర్షాల సమయంలో ధాన్యం రక్షణకు టార్పాలిన్లు ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అలాగే లారీల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లాలో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా

**-జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**

**-జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ (ప్రజాజ్యోతి ) 06 మే :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో తేదీ: 08-05-2026 న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్లు కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓ లు పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ంఫ్ స్త్ర్ వశ్రీఖఅస్త్రఖఅఖ.స్త్రశీజ.ఱఅ/జూతీఖ-ఝజూఖశ్రీఖఱ 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఎల్లయ్య , సీఈఓ , జిల్లా పరిషత్, యాదయ్య గారు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల , ఉపాధి కల్పన అధికారి రామరాజు , పరిశ్రమల శాఖ అధికారి ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓ లు, తహసీదార్లు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాల పనితీరుపై తహసీల్దార్ సమీక్ష

**-వర్షంతో తడిసిన వడ్లపై ప్రత్యేక దృష్టి**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 05:** తూప్రాన్ మండల పరిధిలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను తూప్రాన్ తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఇస్లాంపూర్, గుండ్రేడపల్లి, దాతర్‌పల్లి గ్రామాల్లో వర్షం కారణంగా తడిసిన వడ్ల పరిస్థితిని పరిశీలిస్తూ, కేంద్రాల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో అమలు అవుతున్న విధానాలు, వడ్ల నాణ్యత, కొనుగోలు ప్రక్రియపై ఇన్‌చార్జ్‌లతో చర్చించి అవసరమైన సూచనలు అందించారు. తడిసిన వడ్లను నేరుగా కేంద్రాలకు తీసుకురాకుండా, బాగా ఎండబెట్టి తరువాత మాత్రమే విక్రయానికి తీసుకురావాలని రైతులకు సూచించారు.వడ్లలో తేమ శాతం నియంత్రణలో ఉండటం, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని అలానే ఉంచకుండా, సరైన విధంగా ఎండబెట్టి భద్రపరిచితే నష్టం తగ్గుతుందని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని విక్రయిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొంటూ, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.

# పంట మార్పిడితోనే అన్నదాతలకు మేలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** రైతులు మూస పద్ధతుల్లో వరి సాగుకే పరిమితం కాకుండా, లాభసాటి పంట మార్పిడి విధానాన్ని అనుసరించినప్పుడే అన్నదాతలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి పేర్కొన్నారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన 'రైతు వారోత్సవాల' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ నాగేష్, పురచైర్మన్ లక్ష్మితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దశాబ్ద కాలంలో రాష్ట్రంలో వరి సాగుతో పాటు యూరియా వినియోగం రెట్టింపు కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ సాగుపై మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, ఆర్డీవో రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారిణి దీపిక,మాజీ'పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షుడు మిరియాల చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



# శివ్వంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 06:**
శివ్వంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ వేసవి ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బ్యాంకుకు, మండల రెవెన్యూ కార్యాలయం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం రక్షకభట నిలయం వివిధ ప్రభుత్వ కార్యాలయమునకు వచ్చే ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శివ్వంపేట గ్రామస్తులు యువకులు తదితరులు చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కౌడిపల్లి మార్కెట్ యార్డ్‌లో చలివేంద్రం ప్రారంభం

### మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





కౌడిపల్లి ప్రజా జ్యోతి, మే 6: వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కౌడిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండలు మండిపోతున్న ఈ కాలంలో మార్కెట్‌కు వచ్చే ప్రజలు, రైతులు, కూలీలు, వ్యాపారులు, ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చలివేంద్రం ద్వారా రోజూ మార్కెట్‌కు వచ్చే వందలాది మంది ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గ్రామపంచాయతీ బాధ్యత అని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, సామాజిక సేవా కార్యక్రమాల్లో అందరూ ముందుండాలని పిలుపునిచ్చారు. వేసవి కాలంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు, సేవాసంస్థలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, దేవేందర్, లక్ష్మి, శరత్ కుమార్, మంగళపర్తి సందీప్, ప్రశాంత్, బొంతమ్మ సంగప్ప పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా, కుర్మ లక్ష్మణ్, జిల్లా నాయకులు రాగుల భూమయ్య, పటేల్ తిరుమలేష్, ఉడుత రాజు, ఉడుత మురళి, సాలె దుర్గయ్య, పాషా, యాదుల్, దార అనిల్ కూరగాయల వెంకటేశం, బాబుమియా కారోబర్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం

### రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి






**మెదక్ (ప్రజాజ్యోతి) :**
కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతోబుధవారంసమీక్ష సమావేశం నిర్వహించారు. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, డ్రగ్స్ నియంత్రణ, కిషోర బాలికల ఆరోగ్య అవగాహన, విద్య అవగాహన, పాఠశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..బాలలు సురక్షితంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా ఎదగడానికి అవసరమైన అన్ని హక్కులను కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ స్పష్టం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా, ఎలాంటి ఒత్తిడులు ఉన్నా కూడా కమిటీ కఠిన చర్యలుతీసుకుంటుందని ఆమె గట్టిగా హెచ్చరించారు. చిన్నారులు మన సమాజానికి భవిష్యత్తు బలమైన స్థంభాలు. వారి శారీరక, మానసిక, భావోద్వేగ వికాసానికి అనుకూల వాతావరణం కల్పించడం అత్యవసరం. అయితే ఇటీవల కొంతమంది బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ బాలలపై దౌర్జన్యాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యా హక్కుల నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేలా సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, బాలల సంరక్షణ గృహాలు, అనాథాశ్రమాలు వంటి ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వందనా గౌడ్, చందన, సరిత, అపర్ణ, అగర్వాల్, వచన్ కుమార్ సిద్దిపేట డిఆర్ఓ నాగరాజమ్మ , మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సిద్దిపేట అడిషనల్ ఎస్పీ ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**-బాధితురాలికి రూ.2 లక్షల విక్టిమ్ కంపెన్సేషన్ మంజూరు**

**-జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 06 :**
మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో 2019 లో మతిస్థిమితం లేని మైనర్ బాలికపై జరిగిన అమానుష లైంగిక దాడి కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు వెలువరించిన తీర్పు సమాజానికి గట్టి హెచ్చరికగా నిలిచిందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడు అర్కెల నాగేశ్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధించడంతో పాటు, బాధితురాలి మానసిక వేదన, పునరావాసం దృష్ట్యా రూ. 2,00,000 విక్టిమ్ కంపెన్సేషన్ మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో మైనర్ బాలికపై జరిగిన దారుణం అత్యంత విషాదకరమని, ఆమె మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో గర్భవతి అయినా విషయాన్ని కూడా గుర్తించలేకపోవడం సమాజాన్ని కలచివేస్తుందని ఎస్పీ అన్నారు. ఆరు నెలల తర్వాత విషయం వెలుగులోకి రావడంతో కేసు నమోదు చేసి, పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం బాధితురాలికి 7 సంవత్సరాల వయస్సు గల కుమారుడు ఉన్నాడని తెలిపారు. దాదాపు ఆరు సంవత్సరాల పాటు సాగిన ఈ కేసులో ప్రజా అభియోగాధికారి బాలయ్య సమర్థంగా వాదనలు వినిపించడం, భరోసా కేంద్రం లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత బాధితురాలికి మానసిక ధైర్యం నింపి, ఆమె సాక్ష్యం చెప్పడానికి సిద్ధం చేసి కేసు విజయంలో కీలకమయ్యారని అన్నారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ కె.సుభాష్ , దర్యాప్తు అధికారి డీఎస్పీ కిరణ్, లైజనింగ్ అధికారులు ఎఎస్ఐ విఠల్, కృష్ణ, కోర్టు సీడీఓ నాగరాజు అందరి కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టడంలో పోక్సో చట్టం అత్యంత కఠినమైందని, ఇటువంటి నేరాలకు పాల్పడేవారికి తప్పనిసరిగా కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. న్యాయం ఆలస్యమైనా తప్పక జరుగుతుందనే సందేశాన్ని ఈ తీర్పు స్పష్టంగా ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితురాలి ధైర్యం, అధికారుల నిబద్ధత, న్యాయవ్యవస్థ కట్టుదిట్టమైన చర్యలు కలిసొచ్చినప్పుడు నేరాలకు తావుండదని అన్నారు. చిన్నారి భవిష్యత్తు కాపాడటం మనందరి బాధ్యత అని పునరుద్ఘాటించారు.

# బొల్లారాన్ని మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి:
బుధవారం ఉదయం బొల్లారం డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు పాదయాత్ర చేస్తూ కాలనీల్లో పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన అంజిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే మార్నింగ్ వాక్ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలంటే అధికారులు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలలో వారానికి ఒకరోజు మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను సేకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మార్నింగ్ వాక్ సందర్భంగా గుర్తించిన సమస్యలపై అధికారులు వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ ప్రదీప్‌తో పాటు వివిధ శాఖల అధికారులు,నాయకులు ఆనంద్ కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని రైతులు విక్రయించాలి

**- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ జి. రాజేందర్**



కొండాపూర్ ప్రజా జ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సంగారెడ్డి ఆర్ డి ఓ రాజేందర్ అన్నారు. మండల పరిధిలోని కొండాపూర్ సొసైటీ కేంద్రాన్ని ఆర్డీవో ఆకస్మిక తనిఖీ వరి ధాన్యంలో ఉన్న తేమను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలని రైతులు తేమ లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు రైతులు ధాన్యాన్ని విక్రయించాలన్నారు. దళారులను నమ్మి రైతులు ఎక్కడపడితే అక్కడ అమ్మి మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. ఆర్డిఓ వెంట తాసిల్దార్ అశోక్, మండల వ్యవసాయ అధికారి గణేష్, రైతులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహణ



**మునిపల్లి మే 6 (ప్రజా జ్యోతి) :**
పరిధిలోని పెద్దగోపులారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశానుసారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి గారు, లబ్ధిదారుడి ఇంటికి గృహప్రవేశం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవన స్థాయి మెరుగుపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల అధ్యక్షులు సతీష్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ పొండు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ విజయ్, మండల సీనియర్ నాయకులు సంగన్న, దుర్గయ్య, పెద్దగోపులారం సర్పంచ్ మల్లేశం, ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ గుడ్డ పటేల్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో ఆనంద వాతావరణంలో జరిగిన ఈ గృహప్రవేశ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.

# ఆడబిడ్డల వివాహానికి చేయూత

**- హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**



**జహీరాబాద్, మే06(ప్రజా జ్యోతి న్యూస్) :**
నియోజకవర్గ జహీరాబాద్ మండల పరిధిలోహుగ్గెల్లి గ్రామంలో ఆడబిడ్డల వివాహానికి చేయూత నిస్తున్నామని సర్పంచ్ పట్లోళ్ళ. విమల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని పుట్టి.వెంకట్ కుమార్తె వివాహానికి సర్పంచ్ తరుపున ప్రతినిధులు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె పెళ్లికి సహాయం అందించిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు నర్సింహులు, సంజీవ్,.వార్డు సభ్యులు నరేష్ తో పాటు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.ఎల్. సంగీత



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.

# వేసవి దృష్ట్యా ముందస్తు చర్యలు

**సదాశివపేట 13వ వార్డులో కొత్త రెండు బోర్ల ఏర్పాటు."**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**సదాశివపేట 13వ వార్డు పరిధిలో ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడమే లక్ష్యంగా, రెండు నూతన బోర్లు వేయించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. వేసవి దృష్ట్యా మరియు పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాము. ఈ కార్యక్రమాన్ని అడ్వకేట్ సంక్షయ్ గౌడ్, దిడ్డిగే నాగేష్, మరియు దత్తు గౌడ్ దగ్గరుండి పర్యవేక్షించారు. పనులు నాణ్యంగా, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు."వార్డు ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం మరియు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చేయడం మా ప్రథమ ప్రాధాన్యత. ప్రజల సహకారంతో 13వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాము. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం కృషి చేస్తూనే ఉంటాము."



## గీతం విద్యార్థి రాజ్య లక్ష్మీ కి పీ హెచ్ డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతిః హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీకి చెందిన పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మి దేవికి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టరేట్ (పీహెచ్.డీ.) లభించింది. జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా చికిత్సా సామర్థ్యంపై ఆమె నిర్వహించిన పరిశోధన విజయవంతమైంది. ఈ విషయాన్ని ఆమెకు పలు సూచనలు చేసిన ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ విన్యాస్ వెల్లడించారు.'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్‌తో కలిపి స్వల్ప-శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ - ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో ఊబకాయం, టైప్-2 మధుమేహ నియంత్రణలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వెల్లడైందని,స్థిరమైన ప్రయోగాత్మక నమూనాల ఆధారంగా నిర్వహించిన ఈ అధ్యయనంలో మిశ్రమ చికిత్స శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణ వంటి కీలక జీవక్రియ పారామితులను గణనీయంగా మెరుగుపరిచినట్టు తేలిందని, హిస్టోలాజికల్ విశ్లేషణల ద్వారా కాలేయం, ప్యాంక్రియాస్ కణజాలాల్లో కూడా స్పష్టమైన మెరుగుదలలు గుర్తించినట్టు వివరించారు.ప్రత్యేకంగా పరిశీలించిన ఎస్సీఎఫ్ఏల్లో బ్యూటిరేట్ అత్యుత్తమ యాంటీడయాబెటిక్ ప్రభావాన్ని చూపినట్టు అధ్యయనం వెల్లడించింది. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్ లు న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్లతో బలమైన పరస్పర చర్య కలిగి ఉందని గుర్తించారు. దీని ద్వారా జీవక్రియ సంకేత మార్గాల్లో బ్యూటిరేట్ పాత్ర మరింత స్పష్టమైందని తెలిపారు.ఈ పరిశోధనల ఆధారంగా, ఎస్సీఎఫ్ఏలు ముఖ్యంగా ప్రోబయోటిక్స్‌తో కలిపి వినియోగించినప్పుడు ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడంలో మరియు నియంత్రించడంలో ప్రభావవంతమైన చికిత్సా మార్గాలుగా ఉపయోగపడే అవకాశముందని సూచించారు.పి.రాజ్యలక్ష్మి దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, విభాగాధిపతులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రైతు వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నా

**- జహీరాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏ.సాయి చరణ్**



**జహీరాబాద్, మే 06(ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సాయిచరణ్ మాట్లాడుతూ... రైతులు పండించిన పంటకు వ్యవసాయ కొనుగోలు కేంద్రాలలో సరైన గిట్టుబాటు ధర కల్పించి మరియు వ్యవసాయ ఉత్పత్తుల, మార్కెటింగ్ అవకాశాల పై అవగాహన కల్పించి, రైతులను రాజులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వారు వ్యాఖ్యా నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు శేఖర్, జఫర్, అఖిల్, కిషన్, ఆంజత్, శంకర్ పాటిల్, మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం

**-కలిసికట్టుగా కార్యకర్తలు బయలుదేరాలి**



**ప్రజా జ్యోతి రామయంపేట్ మే 6:** రామాయంపేట కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రామాయంపేట పట్టణం రామాయపేట మండలం నిజాంపేట మండలాలకు సంబంధించి సమావేశం నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు జిల్లా ప్రభాకర్ మురళీధర్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు హాజరై దిశా నిర్దేశం చేశారు. పదో తారీఖున జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మూడోసారి గెలిచిన తర్వాత మొదటిసారి మన రాష్ట్రానికి రావడం మొదటిసారి కాబట్టి పరిస్థితుల్లో జన సముద్రాన్ని తలపించేలా జన సమీకరణ చేయాలని జన సమీకరణ కోసం ఇంటింటికి వెళ్లి ఆహ్వానించడం జరగాలని అదేవిధంగా యువతతో ర్యాలీలు నిర్వహించి సభకు ఆహ్వానించాలని ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రెండున్నర సంవత్సరాల్లో ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా నిలబెట్టలేదని విమర్శించారు. వ్యవసాయదారులను నిండా ముంచిందని ఇప్పటివరకు కూడా వరి ధాన్యం కళ్ళల్లో ఉన్న ఇప్పటివరకు ధాన్యం కొనకుండా రైతులను నిండా ముంచుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎదవ చేశారు. ప్రధాని మోడీ పదో తారీకు వచ్చి పోయిన తర్వాత ప్రభుత్వాన్ని అడుగడుగున నిలదీస్తామని ప్రభుత్వం చేసే అనేక దుర్మార్గాల నిండా కడతామని ఈ ప్రభుత్వంలో అధికమయ్యాయి అని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు మనమందరం కలిసికట్టుగా పనిచేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గంతే దించి డబ్బులు ఇంచర్ సర్కార్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి మండల అధ్యక్షులు నవీన్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శేఖర్ అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి అనిల్ పట్టణ నాయకులు పబ్బ సత్యనారాయణ గుప్తా, అనంతలక్ష్మి రమణ గుప్తా, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య జిల్లా నాయకులు దోమకొండ రాములు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యువ మోర్చా అధ్యక్షుడు కన్నయ్య యువమోర్చా నాయకులు శేఖర్ నాగరాజు కన్నయ్య అనిల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రమ్మ నూతన గృహప్రవేశానికి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బి సంజీవరెడ్డి



**కల్హే ర్. 6.,మే. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మీరఖాన్ పేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఇంద్రమ్మండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నూతన గ్రామం నిర్మించిన సందర్భంగా గృహప్రవేశం విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి లబ్ధిదారులకు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని బీద బలహీన బడుగు వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇంటి నిర్మాణం చేయడానికి ముందు ముందుండి వారికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శంకరమ్మ. మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాణిక్యం.ఆనంద్. మల్దొడ్డి తుకారాం స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఆడపడుచు పెళ్లికి పుస్తమెట్టెలు అందజేసిన సర్పంచ్

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు -అన్నగా బాధ్యత తీసుకోవడం సంతోషంగా ఉందన్న సాయి కిరణ్**



**అందోలు, మే06, (ప్రజాజ్యోతి):** గ్రామ ఆడపడుచు పెళ్లికి అన్నగా బాధ్యత తీసుకొని పుస్తె మెట్టెలు అందజేయడం సంతోషంగా ఉందని సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ అన్నారు. అందోలు మండలం నేరడిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మక్తాగూడెం దుర్గయ్య పుష్పలత ల కుమార్తె నాగరాణి వివాహ మహోత్సవం సందర్భంగా నేరడిగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ పుస్తె మెట్టలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేయడం జరగింది. గ్రామ ఆడపడుచు సోదరి నాగరాణి పెళ్లిలో ఒక సొంత అన్నలా బాధ్యత తీసుకొని పుస్తె మెట్టలు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామస్తుల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని మాట ఇచ్చానని అందుకు అనుగుణంగా తాను సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుండి గ్రామ ఆడపడుచుల పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేయడం జరుగుతుందన్నారు. శుభకార్యక్రమంలో సర్పంచ్ సాయికిరణ్ తల్లి వసంత, మక్తాగూడెం వార్డ్ మెంబర్ విష్ణు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

# భారతదేశంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ మరియు కిషోర బాలికల సంక్షేమం గురించి

**- బాల కార్మికులు కిషోర్ బాలికలు నియంత్రపై చట్టాలు అవగాహన**







**కల్వ్ ర్. 6.మే. ప్రజా జ్యోతి :**

బాల కార్మికులు బాల్య వివాహాలు సర్వస్వం కోల్పోయి నిస్సహాయ జీవులుగా నిలుస్తూ నిలుపుకు అద్దాలుగా నిలుస్తున్న బాల కార్మికులు కిషోర్ బాలికలు వారిపై అధ్యయనం ప్రతి ఒక్కరు ముందు వరుసలో ఉండి జరగరాని సంఘటన నియంత్రించడానికి ముందుకు రావాలి ప్రపంచంలో విస్తు గొల్పే జరగరాని సంఘటనలకు కారణం . డ్రగ్ నియంత్రణపై నిదప్స్ చట్టం కీలకం. ఇవి సామాజిక సమస్యలను నిర్మూలించడానికి చట్టాలు, కృషి చేస్తున్నాయి.

**బాల్య వివాహాలు :**

బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయి మరియు చట్టవిరుద్ధం. 18 ఏళ్లు దాటని వారికి వివాహాలు జరపడం నేరం, శిక్షలు విధించబడతాయి. అధికారులు ర్యాలీలు, అవగాహన సదస్సుల ద్వారా నిర్మూలణకు కృషి చేస్తున్నారు.

**బాల కార్మిక వ్యవస్థ :**

14 సంవత్సరాల లోపు బాలలు, 18 ఏళ్ల లోపు కౌమారులు మాదకర పనుల్లో పని చేయడం చట్టబాహ్యం. బడిబయటి పిల్లలను బడుల్లో చేర్చడం, చైల్డ్‌లైన్ 1098కు ఫిర్యాదు చేయాలని సూచనలు. టాస్క్‌ఫోర్స్ కమిటీలు కలిసి నిర్మూలణకు పని చేస్తున్నాయి.

**కిషోర బాలికలు :**

కిషోర బాలికలకు వసతి గృహాలు, పౌష్టికాహారం, ఐరన్ మాత్రలు అందించి విద్య, ఆరోగ్యం పెంపొందిస్తున్నారు. బాల్య వివాహాల నిరోధానికి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. సబల పథకం ద్వారా నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేస్తున్నారు.

**డ్రగ్ నియంత్రణ :**

న్డప్స్ చట్టం 1985 (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్) మాదక ద్రవ్యాల ఉత్పత్తి, అమ్మకం, వాడకాన్ని నిషేధిస్తుంది. శిక్షలు 6 నెలల నుంచి 20 సంవత్సరాల కారాగారం వరకు, పునరావృత నేరాలకు మరణశిక్ష కూడా. వైద్య ప్రయోజనాలకు మినహాయింపు ఉంది.బాల కార్మికులను రక్షించడానికి చట్టాల అమలు, అవగాహన మరియు సమాజ భాగస్వామ్యం కీలకం. 14 సంవత్సరాల లోపు పిల్లల పని నిషేధం, 1098 చైల్డ్‌లైన్ ద్వారా వెంటనే సహాయం పొందవచ్చు.చట్టాలు మరియు పథకాలుబాల మరియు కౌమార కార్మిక (నిషేధం ఀ నియంత్రణ) చట్టం 1986 (2016 సవరణ) ప్రమాదకర పనులు నిషేధిస్తుంది. నిసిల్ప్ పథకం కింద 9–14 ఏళ్ల పిల్లలను రక్షించి, ఎస్టీసీ లలో శిక్షణ, పునరావాసం అందిస్తారు. యజమానులకు రూ.20,000 జరిమానా, బాలల సంక్షేమ నిధికి జమ చేస్తారు.

**రక్షణ చర్యలు :**

బాల కార్మికులను చూస్తే చైల్డ్‌లైన్ 1098కు కాల్ చేయండి లేదా స్థానిక పోలీసు/కార్మికాధికారికి ఫిర్యాదు చేయండి.ప్రమాదకర పనుల్లో ఉన్నవారిని వెంటనే ఉపసంహరించి, పాఠశాలలో చేర్చండి.తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నడపండి, పేదరిక నిర్మూలన పథకాలు అందించండి.

**సామాజిక బాధ్యత :**

స్వచ్ఛంద సంఘాలు, గ్రామ కమిటీలు సర్వేలు చేపట్టి గుర్తించండి. ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ వంటి కార్యక్రమాలు ద్వారా వలస పిల్లలు, బాలికలపై దృష్టి పెట్టండి. విద్య ప్రాధాన్యత ఇచ్చి, కౌన్సిలింగ్ అందించండి.బాల కార్మికుల సమస్యలు పేదరికం, చట్టాల అమలు లోపాలు వల్ల ఇంకా కొనసాగుతున్నాయి. భారతదేశంలో లక్షలాది మంది పిల్లలు పనిలో చిక్కుకుని విద్య, ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు.

**ప్రధాన కారణాలు :**

తల్లిదండ్రుల నిరపేక్ష పేదరికం, పెద్ద కుటుంబాలు; పిల్లల ఆదాయం కుటుంబానికి అవసరం అవుతుంది.నిరక్షరాస్యత, ఉపాధి లోపాలు, వలసలు; తక్కువ వేతనాలతో యజమానుల దోపిడీ.

ప్రపంచీకరణ, వాతావరణ సంక్షోభం, సామాజిక అసమానతలు సంఖ్యను పెంచుతున్నాయి.చట్టాల అమలు లోపాలుచట్టాలు (1986 చట్టం) ఉన్నా అధికారుల నిర్లక్ష్యం, ప్రజల్లో అవగాహన లోపం వల్ల ఉల్లంఘనలు కొనసాగుతాయి. పోలీసులు పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తే మళ్లీ పనికి తిరిగి వస్తారు. ప్రసారాలు, సంఘాలు సమర్థవంతంగా పని చేయడం లేదు.

**పరిణామాలు :**

పిల్లలు ప్రమాదకర పనుల్లో (పొలాలు, ఫ్యాక్టరీలు) దోపిడీకి, లైంగిక దుర్వ్యసనాలకు గురవుతారు. విద్య కోల్పోయి దారిద్ర్య వలయం కొనసాగుతుంది. ఐఎల్వో వంటి సంస్థలు నిర్మూలణకు కృషి చేస్తున్నా సమగ్ర చర్యలు అవసరం.బాల కార్మికులు మరియు బాల్య వివాహాలు రెండూ బాలల హక్కులను భంగపరుస్తాయి, కానీ కారణాలు, పరిణామాలు, చట్టాలు వేరుగా ఉన్నాయి.

రెండింటిలోనూ పేదరికం ప్రధాన కారణం, కానీ బాల్య వివాహాలు మహిళలపై ఎక్కువ ప్రభావం చూపుతాయి.రెండూ చట్టబాహ్యం, 1098 చైల్డ్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. బాల కార్మికులు శారీరక దోపిడీకి గురవడం ఎక్కువ, బాల్య వివాహాలు దీర్ఘకాలిక మానసిక హింసకు దారి తీస్తాయి. సమాజ అవగాహన, పేదరిక నిర్మూలన రెండింటికీ మూపేదరికం, తల్లిదండ్రుల ఆదాయ అవసరం, వలసలు లం.అబ్బాయిలు, బాలికలు (పొలాలు, ఫ్యాక్టరీలువిద్య కోల్పోవడం, ఆరోగ్య సమస్యలు, దోపిడీ )సాంప్రదాయాలు, ఆడపిల్లల భద్రత, పేదరికం ప్రధానంగా బాలికలు (18 ఏళ్ల లోపు)గృహ హింస, గర్భ సంబంధ సమస్యలు, వితంతువు జీప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ (18/21 ఏళు ), రూ.1 లక్ష జరిమానా

**పోలిక పట్టిక:**

రెండూ చట్టబాహ్యం, 1098 చైల్డ్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. బాల కార్మికులు శారీరక దోపిడీకి గురవడం ఎక్కువ, బాల్య వివాహాలు దీర్ఘకాలిక మానసిక హింసకు దారి తీస్తాయి. సమాజ అవగాహన, పేదరిక నిర్మూలన రెండింటికీ మూలం.బాల్య వివాహాలను ఆపడానికి చట్టాల అమలు, అవగాహన మరియు సమాజ భాగస్వామ్యం అవసరం. ప్రభుత్వ పథకాలు, స్థానిక చర్యలుీలకం.చట్టపరమైన చర్యలుప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ప్రకారం, 18 ఏళ్ల లోపు బాలికలు, 21 ఏళ్ల లోపు అబ్బాయిల పెళ్లి చట్టవిరుద్ధం; రూ.1 లక్ష జరిమానా, 2 సంవత్సరాల జైలు. బాల్య వివాహం తెలిస్తే చైల్డ్‌లైన్ 1098కు కాల్ చేయండి లేదా పోలీసులకు (సెక్షన్ 151 జతీూజ) ఫిర్యాదు చేయండి. మెజిస్ట్రేట్‌కు ఇంజంక్షన్ ఆర్డర్ తీసుకుని వివాహాన్ని ఆపవచ్చు.నివారణ చర్యలుగ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంఘాలు సర్వేలు చేపట్టి ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి.తల్లిదండ్రులు, బంధువులకు బాల్య వివాహ హానులు (విద్య కోల్పోవడం, ఆరోగ్య సమస్యలు) వివరించి వివాహం రద్దు చేయించాలి.

వివాహ నమోదు చట్టం అమలు: వయసు ధ్రువీకరణ పత్రాలు లేకుండా రిజిస్టర్ చేయకూడదు.ప్రభుత్వ పథకాలు

**బేటీ బచావో బేటీ పఢావో పథకం :**

బాలికల విద్యను ప్రోత్సహించి, సామాజిక మనస్తత్వాలను మారుస్తుంది. సీఎంపీఓలు (బాల్య వివాహ నిషేధ అధికారులు) జిల్లా స్థాయిలో పని చేస్తారు. బాలికలు మేజారిటీ వచ్చిన 2 ఏళ్లలోపు కోర్టులో పిటిషన్ వేసి వివాహం రద్దు చేసుకోవచ్చు.?బేటీ బచావో బేటీ పఢావో (బీబీప్ ) పథకం 2015లో ప్రారంభమై, బాలికల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం, వాటి విద్య, సాధికారతను పెంచడంలో గణనీయ ప్రభావం చూపింది.

**ప్రధాన ప్రభావాలు :**

లింగ నిష్పత్తి (సీస్సార్ ) దేశవ్యాప్తంగా మెరుగుపడింది; 2015లో 918 నుంచి 2021లో 929కి పెరిగింది. ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు, మీడియా ప్రచారాలు బాలికల విద్య నమోదును 90% పైకి తీసుకెళ్లాయి. సుకన్య సమృద్ధి యోజనతో లింక్ అవుతూ తల్లిదండ్రుల పొదుపు అలవాటును పెంచింది.ప్రాంతీయ పురోగతిహర్యానా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో సీస్సార్ 20 పాయింట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో అవగాహన కార్యక్రమాలు, గ్రామ స్థాయి సమావేశాల ద్వారా బాల్య వివాహాలు తగ్గాయి. 10 సంవత్సరాల్లో పది కోట్ల మంది ప్రయోజనపడ్డారు.

సవాళ్లుఅమలులో నిధుల ఆలస్యం, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక మనస్తత్వ మార్పు జరగడానికి సమయం అవసరం. ఫలితంగా బాలికల డ్రాప్‌ఔట్ రేటు 10% తగ్గినా, పూర్తి నిర్మూలణకు మరిన్ని చర్యలు కావాలి.బేటీ బచావో బేటీ పఢావో పథకం బాలికల సంక్షేమానికి, లింగ సమానత్వానికి గణనీయ లాభాలు అందిస్తుంది. ఇది అవగాహన, ఆర్థిక సహాయం ద్వారా సామాజిక మార్పును తీసుకొస్తుంది.

**ప్రధాన లాభాలు :**

లింగ నిష్పత్తి మెరుగుదల: భ్రూణ హత్యలు, ఆడపిల్లల పట్ల వివక్ష తగ్గించి జూ=ను పెంచుతుంది; సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎసయ్ )తో లింక్ అవుతూ పొదుపు ప్రోత్సాహిస్తుంది.

విద్య ప్రోత్సాహం: బాలికల చదువుకు ఆర్థిక సహాయం, డ్రాప్‌ఔట్ రేటు తగ్గించి స్వయం సమృద్ధిని పెంచుతుంది.ఆర్థిక భద్రత: ూలో 8.2% వడ్డీ పొంది పన్ను మినహాయింపు; విద్య, వివాహ ఖర్చులకు మద్దతు.

సామాజిక ప్రయోజనాలు

బాలికల భద్రత, మనుగడను నిర్ధారిస్తూ సరైన వయస్సులో వివాహాలు పెంచుతుంది.

అక్షరాస్యత తగ్గించి, సామాజిక గౌరవం, సాధికారతను పెంపొందిస్తుంది.

ప్రజల్లో అవగాహన పెంచి ఆత్మగౌరవాన్ని ప్రోత్సహిస్తుంది.కిషోర బాలికల బాల్య వివాహాల నియంత్రణలో పౌరుల హక్కులు మరియు విధులు ముఖ్యమైనవి. భారతదేశంలో బాల్య వివాహాలు పూర్తిగా నిషేధించబడ్డాయి; వివాహ వయసు పురుషులకు 21 సంవత్సరాలు, మహిళలకు 18 సంవత్సరాలు .

**పౌరుల హక్కులు :**

బాలికలకు విద్య, భద్రత, ఆరోగ్యం, మరియు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంటుంది .బాల్య వివాహం ద్వారా తమ జీవన భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ దెబ్బతింటుందని న్యాయస్థానం పేర్కొంది .చట్టవిరుద్ధమైన బాల్య వివాహాన్ని రద్దు చేయించుకోవడానికి చట్టబద్ధమైన మార్గాలు ఉన్నాయి .పౌరుల విధులుబాల్య వివాహాన్ని చేయకూడదు, ప్రోత్సహించకూడదు, నిర్వహించకూడదుతల్లిదండ్రులు, సంరక్షకులు, సమాజ పెద్దలు బాలికల విద్యను ప్రోత్సహించి, వివాహాన్ని త్వరపడకుండా చూడాలి.ఇలాంటి సందర్భాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి; ఇది చట్టాన్ని అమలు చేయడంలో సహాయపడుతుంది .

**చట్టపరమైన అంశాలు :**

బాల్య వివాహాలు కాగనిజబుల్ , నాన్ బెల్.నేరాలు; పాల్గొన్నవారికి జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చు .మైనర్ వివాహం జరిగినా, వయస్సు వచ్చిన తర్వాత 2 సంవత్సరాల్లో కోర్టును ఆశ్రయించి దానిని రద్దు చేసుకోవచ్చు; బలవంతం లేదా మోసం ఉన్నప్పుడు అది మొదటి నుంచే చెల్లదు.వ్యక్తిగత చట్టాలు కూడా బాల్య వివాహ నిషేధ చట్టాన్ని అడ్డుకోలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది .

**సంక్షిప్తంగా :**

కిశోర బాలికల బాల్య వివాహాలను నియంత్రించాలంటే, హక్కుల పరిరక్షణ ం చట్ట అమలు ం కుటుంబ/సమాజ అవగాహన కలిసి పనిచేయాలి. మానసికంగా కృంగిపోయిన బాలికల మరియు కిషోర్ బాలికలకు బాల కార్మికులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ప్రత్యేక ముందుండి వారికి నిస్పృహాలు ఉండకుండా స్వేచ్ఛ జీవితాన్ని ఇవ్వడానికి ముందుకు రావాలని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలి.

